విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్టాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## క్వాంటమ్ ఏర్పాటు చారిత్రక ఘట్టం

### దూరదృష్టి ఉన్న నాయకుడు చంద్రబాబు

### అమరావతిలో ఏర్పాటుపై మంత్రుల హర్షం



**అమరావతి,ఫిబ్రవరి 7 (చట్టం న్యూస్):** భారత తొలి క్వాంటమ్ ఎకో సిస్టమ్‌కు అమరావతిలో శంకు స్థాపన ఓ చారిత్రక ఘట్టమని మంత్రులు అచ్చెన్నాయుడు, మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు ప్రశంసించారు. దేశ భవిష్యత్తును ముందే ఊహించే దూరదృష్టి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని

మిగతా 2వ పేజీలో..


సంపుటి : 14 • సంచిక : 27 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi ఆదివారం 8 ఫిబ్రవరి 2026 • పేజీలు : 8 • వెల 2/-


# ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు

- లోపాలను సవరించడానికే మార్పులు
- పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్

**అనంతపురం,ఫిబ్రవరి7 (చట్టం న్యూస్):** ఉపాధి హామీ పథకం పేరు మార్పు వల్ల కూలీలకు ఎలాంటి నష్టం జరగదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. రావుల చెరువులో పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేశారు. దీంతో రైతులకు మేలు జరిగిందని, వారి భూమికి భరోసా దక్కిందన్నారు. బత్తలపల్లిలో నిర్వహించిన వీబీజీరాంజీపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వల్ల గతంలో రాజకీయ నాయకులు, వారి అనుచరులే లబ్ధి పొందా రన్నారు. అందుకే లోపాలను సవరించి గ్రామాలను అభివృద్ధి చేయడానికి పథకం పేరు మార్చినట్లు తెలిపారు. దేశంలో గాంధీవారసులు లేకున్నా ఆయన పేరు పెట్టుకుని కొందరు చెలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళల బాధను అర్థం చేసుకున్న ప్రధాని మోదీ దేశంలో 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన అక్రమాలు, దౌర్జన్యాలు ప్రజలు

మిగతా 2వ పేజీలో..



## ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

### పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి

### ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**తిరుపతి,ఫిబ్రవరి7 (చట్టం న్యూస్):** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని

మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

- మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే
- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు




**హైదరాబాద్,ఫిబ్రవరి 7 (చట్టం న్యూస్):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన–ప్రగతిబాట బహిరంగ

మిగతా 2వ పేజీలో..

## రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషి

- కేరళ తరహాలో హౌజ్ బోట్ల నిర్మాణం
- పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యం
- నంది అవార్డులపై త్వరలోనే నిర్ణయం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి




**రాజమండ్రి,ఫిబ్రవరి7 (చట్టం న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధి చేస్తున్నాం.. సినిమా టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాజమండ్రిలో

మిగతా 2వ పేజీలో..

# దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి

- అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ
- 50 ఎకరాల్లో కార్యాలయాలకు శంకుస్థాపన

**అమరావతి,ఫిబ్రవరి 7 (చట్టం న్యూస్):** దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదిక అయ్యింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. హైదరాబాద్ హైటెక్ సిటీతో మారిన టెక్నాలజీ గతి, ఇప్పుడు అమరావతి క్వాంటమ్ వ్యాలీతో మరింత జోరుగా ముందుకు సాగనుంది. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి దక్కనుంది. కేంద్ర శాస్త్ర,




సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ÷నాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ÷నాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి

మిగతా 2వ పేజీలో..

## పేదలకు వరంగా సిఎం సహాయనిధి

### లబ్దిదారులకు చెక్కులు అందచేసి మంత్రి



**నంద్యాల,ఫిబ్రవరి7(చట్టం న్యూస్):** పేదల పాలిట కల్పతరువు సీఎం సహాయక నిధి అని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,పెట్టుబడులు ,మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు . శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులనుమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..

# టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

- క్వాంటమ్ గురించి అందరికన్నాముందే చర్చ
- క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అమరావతి
- ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్

**అమరావతి,ఫిబ్రవరి7 (చట్టం న్యూస్) :** భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తే.. రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్ట మొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదట సారి చాట్ జీపీటీని అడిగి తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుంది' అని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్‌కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిని ప్రపంచంలోని టాప్ 3 'క్వాంటం వ్యాలీ'లలో ఒకటిగా నిలబెట్టడం తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒక 'స్టార్టప్ స్టేట్' అని, అభివృద్ధి కోసం తాము ఎంతో ఆకలితో ఉన్నామని, అందుకే శరవేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 'క్వాంటం వ్యాలీ' అనే వినూత్న ఆలోచనకు మూలకారకులైన కామకోటి గారికి లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను

మిగతా 2వ పేజీలో..



## క్వాంటమ్ ఏర్పాటు చారిత్రక ఘట్టం

**మొదటి పేజీ తరువాయి..**

కొనియాడారు. అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడుతోందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇది కీలక మైలురాయి అని.. అమరావతి కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్‌గా రూపాంతరం చెందుతుందని అన్నారు. నవ్యాంధ్ర యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగాలు, అవకాశాలు.. భవిష్యత్తు టెక్నాలజీలకు కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి వేస్తున్న పునాది, రేపటి భారత భవిష్యత్తుకు దిశానిర్దేశర చేసే అడుగని అన్నారు. గ్లోబల్ టెక్నాలజీలో సరికొత్త విప్లవం అమరావతి క్వాంటమ్ వ్యాలీ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో నవ్యాంధ్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన వెన్నెముకగా ఇది మారనుందని మంత్రులు వెల్లడించారు.

## ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

**మొదటి పేజీ తరువాయి..**

చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అద్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుదూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం పేరుమార్పుతో నష్టం లేదు

**మొదటి పేజీ తరువాయి..**

మరచిపోలేదన్నారు. కొంత మంది కేటుగాళ్లు అధికారంలో ఉండి కూడా ఏ అభివృద్ధి చేయకుండా, వారు మాత్రమే అభివృద్ధి చెందారని వి మర్శించారు. అంతకు మునుపు ఉమ్మడి జిల్లాలోని సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు మంత్రి సత్యకుమార్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించారు. స్పందించిన మంత్రి సమస్యను సీఎం, డీసీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. విద్యార్థులకు బీజేపీ నాయకులు కేతిరెడ్డి దివాకర్‌రెడ్డి క్రికెట్ కిట్లు మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు వీరనారప్ప, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటచౌదరి, రమణ, చల్లాశ్రీనివాసులు, నారాయణస్వామి, సురేంద్ర పాల్గొన్నారు.

## పేదలకు వరంగా సిఎం సహాయనిధి

**మొదటి పేజీ తరువాయి..**

పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయక నిధి కింద 65 మంది లబ్దిదారులకు రూ. 9.20 లక్షల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) కింద ఇద్దరు లబ్దిదారులకు రూ.6.75 లక్షలు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయక నిధి పేద ప్రజలకు వరం లాంటిది అన్నారు. అనారోగ్యంతో బాధపడే ఎంతోమందిని సీఎం సహాయక నిధి కింద ఆదుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి బీసీ తెలిపారు. సీఎం సహాయక నిధి కింద త్వరితగతిన లబ్దిదారులకు సాయం అందేలా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు.పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్య సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.


## టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

**మొదటి పేజీ తరువాయి..**

చంద్రబాబు నాయుడు ఐటీ రంగంలో ప్రపంచ పటంలో నిలిపారని, నేడు అమరావతిని క్వాంటం టెక్నాలజీ ద్వారా గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలుపుతామని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్, క్వాంటం రంగాల్లో వస్తున్న భారీ పెట్టుబడులు ఏపీ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ మండల నాయకుల అధ్వర్యంలో ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం

**9 వార్డ్ అభ్యర్థి జట్టి విజయలక్ష్మి- రాజన్న విజయానికి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ మండల నాయకులు.**



**పెగడపల్లి, ఫిబ్రవరి 07 ( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి బిఆర్ఎస్ మండల నాయకులు ధర్మపురి మున్సిపాలిటీ 9 వార్డ్ కౌన్సిలర్ కు మద్దతుగా కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం 9వ వార్డు అభ్యర్థి జట్టి విజయలక్ష్మి రాజన్న విజయం కొరకు పెగడపల్లి మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు అందరూ కేసీఆర్,నాయకత్వం కొప్పుల ఈశ్వర్ నాయకత్వం వర్ధిల్లాలని జేజేలు కొడుతూ ప్రచారంలో ప్రతి ఇంటింటికి తిరిగారు. ఈ కార్యక్రమంలో ఇరువురాల ఆనందం రాజిరెడ్డి, కర్ణాకర్ రావు, విజయ్ యాదవ్, సంజీవరెడ్డి,తిరుపతి,కనకేష్, నవీన్, ధర్మపురి వాసులు అనేక మంది ప్రచారం పాల్గొన్నారు



# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

**మొదటి పేజీ తరువాయి..**

సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళు తోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కూడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏకో టూరిజం అభివృద్ధికి కృషి

**మొదటి పేజీ తరువాయి..**

నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పర్యాటక రంగానికి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు రూ.150 కోట్ల పెట్టుబడులు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సినిమా టూరిజం అభివృద్ధి ద్వారా రాష్ట్రానికి కొత్త గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇక, కేరళ మోడల్‌ను అనుసరిస్తూ రాజమండ్రి, విజయవాడ నగరాల్లో హౌస్ బోట్లను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉందని కందుల దుర్గేష్ తెలిపారు. గోదావరి నదిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యమన్నారు. అయితే, గత వైసీపీ పాలనలో పర్యాటక రంగం పూర్తిగా నాశనమైందని మంత్రి విమర్శించారు. టూరిజంతో పాటు కళాకారులను కూడా మోసం చేశారని ఆరోపించారు. కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు ఇకపై ఉగాది అవార్డులు అందజేస్తామని ప్రకటించారు.÷ూష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు మంత్రి కందుల దుర్గేష్? ఇందులో అధిక శాతం ఉద్యోగాలు పర్యాటక శాఖ ద్వారా కల్పించాలన్నదే పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వ సంకల్పం అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతోందని మంత్రి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందన్నారు.

హైదరాబాద్‌లో హైటెక్ సిటీ తరహాలో అమరావతిలో 'క్వాంటమ్ వాలీ' నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.428 కోట్ల పెట్టుబడులు సమకూర్చినట్లు చెప్పారు. మరోవైపు.. 2027 జూన్ 26 నుంచి 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని మంత్రి ప్రకటించారు. గోదావరి నది పొడవున ఎక్కడ స్నానం చేసినా పుష్కర పుణ్యం లభిస్తుందనే విధంగా ప్రచారం చేస్తామని తెలిపారు. టూరిజం, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఈ సందర్భంగా కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నంది అవార్డులపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది నాటకోత్సవాలు, అవార్డులపై కార్యాచరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడామని తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే నంది అవార్డులు ప్రదానం చేస్తామని స్పష్టం చేశారు. ఫిలిం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. కొత్త టూరిజం పాలసీ ద్వారా ఏపీలో 4,373 హోటల్స్‌లో రూమ్‌లు ఏర్పాటు చేశామని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు. రూ.428 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని వివరించారు. ఈ ఏడాది నుంచి సీ ప్లేన్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 7 యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేశామన్న ఆయన.. రూ.115 కోట్లతో హరిత హోటల్స్‌ను ఆధునికీకరించామని వెల్లడించారు. పురాతన మండువా ఇళ్లను.. హోంస్టేలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఏపీలో ఉన్న 21 పుణ్యక్షేత్రాల్లో టెంట్‌హౌస్‌లు ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఏపీలో 21 హౌస్‌బోట్లు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ పుష్కరాల్లో తొక్కిసలాట ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును తిరిగి ముద్రించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. అంతర్జాతీయ పర్యాటక డెస్క్‌ను ఏర్పాటు చేస్తామన్న దుర్గేశ్.. వెల్‌నెస్ సెంటర్లను సముద్ర తీర ప్రాంతంలో ఏర్పాటుచేసి పర్యాటక భవన్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో పర్యాటక రంగాన్ని నాశనం చేశారని

ఆరోపించారు. జగన్ హయాంలో కళాకారులను హీనంగా చూశారని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది...





**రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్, ఫిబ్రవరి 7 (చట్టం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే గా పనిచేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్‌లో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో భారీగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా గృహ నిర్మాణ రంగంలో పేదలు, బలహీన వర్గాల వారికి న్యాయం జరిగేలా అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని అన్నారు. గత పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటన్నింటికీ కాంగ్రెస్ పార్టీ పాలనలో పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయని హామీ ఇచ్చారు.. అనంతరం స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి అంశాల్లో ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, ఇంకా మిగిలిన అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి, రాబోయే ఎన్నికల్లో పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజలతో నేరుగా అనుసంధానం కలిగి పనిచేస్తోందని తెలిపారు. ఇంటింటి ప్రచారం, కార్నర్ మీటింగ్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, వాటిని ప్రభుత్వానికి చేరవేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు..

ఈ కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువతతో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నేతలు ప్రజలను కోరారు.

## దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి

**మొదటి పేజీ తరువాయి..**

వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీంతో ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది. భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విధి విధానాలపై శిక్షణా కార్యక్రమం..!






**కర్నూలు , చట్టం న్యూస్ (07 ఫిబ్రవరి 2026):** ప్యానల్ న్యాయవాదులకు మరియు ప్యారా లీగల్ వాలంటీర్లకు వారి విధులు బాధ్యతలు పై శిక్షణ కార్యక్రమం" ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు శనివారం కర్నూల్ జిల్లా న్యాయ సేవ సదన్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్ధి మరియు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ఆధ్వర్యంలో ప్యానల్ న్యాయవాదులకు మరియు ప్యారా లీగల్ వాలంటీర్లకు వారి విధులు, విధివిధానాలు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం 1987 ప్రకారం ప్యానల్ న్యాయవాదులు పనిచేస్తారని తెలిపారు. జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆధ్వర్యంలో సమాజంలోని నిరుపేదలు అణగారిన వర్గలు మరియు న్యాయ సహాయం పొందలేని వారికి ఉచిత న్యాయ సేవలను అందించడానికి ప్యానల్ న్యాయవాదులను నియమిస్తామని తెలిపారు. అర్హులైన వారికి ఉచిత న్యాయ సలహాలు కోర్టులో ప్రాతినిధ్యం మరియు ఇతర చట్టపరమైన సహాయాన్ని అందించడం చేయాలని తెలిపారు. కోర్ట్ కేసుల నిర్వహణ -నిరుపేదల తరఫున ట్రయల్ కోర్టు, ట్రిబ్యునల్స్, హై కోర్ట్ లు మరియు సుప్రీంకోర్టుల వరకు కేసులు వాదించడం చేయాలని తెలిపారు. ముందస్తు న్యాయ సలహా- వివాదాలు కోర్ట్ కు చేరకముందే బాధితులు ఫ్రంట్ ఆఫీస్ లేదా లీగల్ ఎయిడ్ క్లినిక్ లకు వచ్చినప్పుడు వారికి తగిన చట్టపరమైన సలహాలు ఇవ్వడం చేయాలని తెలిపారు. సమిష్టి పరిహారాలు – వివాదాలను రాజీమార్గంలో పరిష్కరించడానికి లోక్ అదాలత్ మరియు మధ్య వర్తిత్వం,సయోధ్య ద్వారా కృషి చేయాలని కోరారు. జైలు సందర్శన న్యాయవాదిగా ఖైదీల హక్కులు, రక్షణను పర్యవేక్షించడం మరియు వారికి చట్టపరమైన సహాయాలను అందించాలని తెలిపారు. ప్యానల్ న్యాయవాదులు ప్రవర్తన నియమావళిని పాటిస్తూ బాధితుల ప్రయోజనాలు కాపాడాలని తెలిపారు. అనంతరం కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ ప్యారా లీగల్ వాలంటీర్లు సమాజంలోని సామాన్య ప్రజలకు మరియు న్యాయ సేవ సంస్థలకు మధ్య వారిదిగా వ్యవహరించాలని తెలిపారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ 2009 పథకం ప్రకారం బలహీన వర్గాలకు న్యాయసహాయ మందేలా చూడడంలో కీలకపాత్ర పోషించాలని తెలిపారు.న్యాయ చైతన్యం కల్పించడం- ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ మరియు బలహీన వర్గాలకు వారికి ప్రాథమిక హక్కులను, చట్టపరమైన హక్కులను మరియు బాధ్యతలను గురించి తెలియజేయాలని తెలిపారు. న్యాయ సహాయం మరియు మార్గదర్శకత్వం – సాధారణ ప్రజలు మరియు తాలూకా మరియు జిల్లా న్యాయ సంస్థల మధ్య వారిదిగా పని చేయాలని తెలిపారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నవారికి ప్రాథమిక సలహాలు ఇవ్వడం కౌన్సిలింగ్ చేయడము ఎవరైనా న్యాయ సహాయం కోసం అభ్యర్థిస్తే అధికార సంస్థ కార్యాలయానికి వారిని తీసుకెళ్లడం మరియు దరఖాస్తు చేసుకోవడంలో సహాయపడాలని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ ప్యారా లీగల్ వాలంటీర్స్ పెండింగ్లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కరించుకోవడంలో ప్రజలకు అవగాహన కల్పించడం మరియు ప్రోత్సహించడము చిన్నచిన్న వివాదాలు అనగా భూమి వాదాలు కుటుంబ వివాదాలు స్థానిక స్థాయిలో న్యాయస్థానానికి వెళ్లకుండానే సామరస్యకంగా పరిష్కరించడానికి ప్రయత్నించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, న్యాయవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు మొదలగువారు ప్యార లీగల్ వాలంటీర్లు గా న్యాయ సేవ అధికార సంస్థలో పనిచేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు మరియు ప్యారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గల్లీ నుండి ఢిల్లీ దాకా బీ జే పీ జెండా ఎగరాలి

- **మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి..**
- **వ్యతిరేకం కాదు బిజెపి..**
- **తీవ్రవాదులకు వ్యతిరేకం..**
- **ఎన్నికల ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు**



**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, చట్టం న్యూస్ :** కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటాలని కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలోశనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 18 వేల ఓట్లకు 16 వార్డులుగా చేయడం జరిగిందని, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పేదలకు ఇండ్లు ,ఉచిత గ్యాస్ కలెక్షన్లు ,మరుగుదొడ్లు, రహదారులు, త్రాగునీరు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించాలని బిజెపి ప్రభుత్వ లక్ష్యమని దశాబ్దల పాలనలో గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరగలేదని ఎద్దేవా చేశారు. కుల మతాలకు చిచ్చుపెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమని బిజెపి ప్రభుత్వం కాదని అందుకు నిదర్శనమే నేడు నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీలో మైనార్టీలకు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా టికెట్లు ఇవ్వడం జరిగిందని, బిజెపి పార్టీ ముస్లింలకు వ్యతిరేకం కాదు తీవ్రవాదులకు మాత్రమే వ్యతిరేకమని, సెక్యులర్ పార్టీలుగా చెప్పుకునే అధికార కాంగ్రెస్ కానీ గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీలు 16 వార్డు కౌన్సిలర్ స్థానాల్లో ఒక్క వార్డు కూడా ముస్లిం సామాజిక వర్గాలకు ఇవ్వకుండా ముస్లింలను విస్మరించి నిర్లక్ష్యం చేశాయని, కేసముద్రం మున్సిపాలిటీ 11వ వార్డు జనరల్ స్థానంలో ముస్లిం మైనార్టీ అయిన మొహమ్మద్ ఖాసింకు టికెట్ ఇచ్చి బిజెపి ఎప్పుడు "సబ్ కా సాత్, సబ్ కా వికాస్ ,సబ్ కా విశ్వాస్" సబ్ కా ప్రయాస్ నినాదాన్ని నిజం చేసిందని పేర్కొన్నారు. బిజెపి పార్టీ బలపరిచిన వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రతి వార్డులో సక్రమ సేవలు అందించాలని, అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యమని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా విశేష సేవలను అందించడం జరుగుతుందని గత పాలనలో బిఆర్ఎస్ పార్టీ నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నర్సింహా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ లాల్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్, లీగల్ సెల్ అధ్యక్షులు తుంపిల్ల శ్రీనివాస్, టౌన్ కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి, జోనల్ ఇంచార్చి లెంకలపల్లి శ్రీనివాస్, ఓలం శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, బొద్దుల సతీష్ ,వేముల సతీష్ రెడ్డి ,బోనగిరి ఉపేందర్, నెల్లికుదురు మండల అధ్యక్షులు చందు రాజకుమార్, ఇనుగుర్తి మండల అధ్యక్షులు గుగులోత్ సురేందర్ , జాటోతు సురేష్, సింగంశెట్టి మధు ,మల్యాల రాములు, జీవన్, బాలచందర్, వాంకుడోత్ నరేష్ నాయక్ ,బిజెపి పార్టీ అభ్యర్థులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

------------

# లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం ప్రశంసనీయం: మామిడి అశోక్

**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, చట్టం న్యూస్ :** కేసముద్రం మండలం కోరుకొండ పల్లి ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ మాట్లాడారు. లయన్స్ క్లబ్ పాస్ట్ జెడ్సీ యర్నం శ్రీరాములు కూతురు సౌజన్య పుట్టినరోజు సందర్భంగా 60 మంది విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, వాటర్ బాటిళ్లు, మిఠాయిలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న పిల్లలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతోఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాస్ట్ జడ్సీ చిర్ర యకాంతం గౌడ్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, శామకూరి నర్సయ్య, చింత కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే హెడ్మాస్టర్ మాదాసి రాజన్నతో పాటు ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఎస్. రఘు ప్రసాద్, ఎస్. రమేష్ కార్యక్రమానికి సహకరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, సమాజహితమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని మామిడి అశోక్ స్పష్టం చేశారు.

# సొంతింటి కల నెరవేర్చడం కాగ్రెస్ ధ్యేయం..... దీపక్ నాయక్



**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 07 :** పేదింటి సొంతింటి కల నెరవేర్చుకోవాలని... ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు... మంచుకొండ గ్రామములో శరవేగంతో పూర్తి చేయబడుతున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు స్లాబుల కార్యక్రమంలో పాల్గొన్న రఘునాథ పాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్ ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీకి రుణపడి ఉంటామని, అలాగే ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవతో...దీపక్ నాయక్ ఆధ్వర్యంలో మంజూరు చేయబడిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయబడుతున్న వేళ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు దీపక్ నాయక్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మంచుకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో మీరు వేసే మీ ఓటు నాకు వేసినట్టుగా భావించి మద్దతు తెలియజేయగలరు : కందాళ.







**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 07 :** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 28,29,30వ వార్డులో సీపీఎం పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మహ్మాద్ మైబలి సాహెబ్ ,శ్రీమతి వెంపటి మాధవి ,రామిశెట్టి విద్యావతి కారు గుర్తి పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

# కఠిన చర్యలు తీసుకుంటాం..!



**కర్నూల్, చట్టం న్యూస్ (07 ఫిబ్రవరి 2026):** న్యాయశాఖ లో నకిలీ ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేసి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి తెలిపారు. ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిన ఉద్యోగాలకు సంబంధించి అక్రమార్కులు నకిలీ నియామక పత్రాలను సృష్టించి నిరుద్యోగులకు మోసం చేస్తున్న ఘటనలు వెలుగులోకి రావడంతో చట్టప్రకారంగా చర్యలు తీసుకుంటామని , నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ధి అన్నారు.

# ముంబాయ్ బయల్దేరనున్న మద్దిశెట్టి మరియు బృందం.



**భద్రాద్రి బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 07 :** తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన మహానేత, ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు అజిత్ దాదా పవర్ అకాల మరణంతో విషాదంలో మునిగిపోయిన వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు, ఆ దుఃఖాన్ని పంచుకుంటూ, ధైర్యం చెప్పేందుకు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిణి సునేత్ర పవర్ ని కలిసేందుకు, మద్దిశెట్టి సామేలు మరియు బృందం నేడు రాత్రి ముంబైకి బయలుదేరనున్నారు. ఇది కేవలం పరామర్శ కాదు ఒక నాయకుడికి మరో నాయకుడు అర్పిస్తున్న హృదయపూర్వక నివాళి. మద్దిశెట్టి సామేలు, ఎన్సీపీ పార్టీ ఎన్ వై సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్.

# 17 వ డివిజన్ లో ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి వేముల కవిత చంద్రశేఖర్



**ఉమ్మడి కరీంనగర్ / ఫిబ్రవరి 7,( చట్టం బ్యూరో) :** కరీంనగర్ నగరపాలక సంస్థ కొత్తపల్లి 17వ డివిజన్లో స్వతంత్ర అభ్యర్థి వేముల కవిత చంద్రశేఖర్ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. ప్రతిరోజు గడపగడపకు తిరుగుతూ ఓటర్లను గెలిపించాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు అనునిత్యం ప్రజలతో మమేకమవుతూ గెలుపు కోసం అహర్నిశలు పాటు పడుతున్నారు. కార్పోరేటర్ గా గెలిస్తే డివిజన్లో ఎన్నో రోజులుగా పేరుకుపోయిన సమస్యలన్నీ పరిష్కరిస్తూ డివిజన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీలు ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రచార క్రమంలో ముఖ్యంగా మహిళలు తమ మద్దతు తెలియజేస్తూ గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు

# 20వ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

**ఒక్కసారి అవకాశం ఇవ్వండి ;**

**జాడి బాల్ రెడ్డి బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 7, (చట్టం బ్యూరో) :** 20 డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి జాడి బాల్ రెడ్డి తెలిపారు. రేకుర్తి 20 డివిజన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో డివిజన్ ఎంతో అభివృద్ధి చేస్తానని ప్రతి ఒక్కరూ ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని కోరారు. తాను గెలిస్తే తన డివిజన్ ఆడపిల్ల పెండ్లికి 5 వేలు ఆర్థిక సాయం చేస్తానని తెలిపారు. అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం చేస్తూ అందుబాటులో ఉంటానని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మచ్చర్ల బిక్షం భౌతికయానికి నివాళి అర్పించిన గంట్ల గౌతమ్ రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా మరిపెడ, ఫిబ్రవరి 7, చట్టం న్యూస్, :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ని మచ్చర్ల బిక్షం స్వర్గస్థులవగా వారి భౌతిక గాయానికి, పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మరిపెడ గంట్ల గౌతమ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో తమ్మనబోయిన ఉమేష్, వంగవీటి భారత్, వెర్మారెడ్డి ప్రవీణ్ రెడ్డి, గుండగని నరేష్ గౌడ్, కాసారపు రమేష్, గంధసిరి రఘు, గంధసిరి లింగమూర్తి, ఉప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

### మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది

### ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7** : భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

## ముంబై మేయర్ పదవి బిజెపికే

### బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే

### డిప్యూటి మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘూడి

### నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక

ముంబై,ఫిబ్రవరి7: ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘూడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్‌లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.

## నిరుద్యోగులకు నకిలీ డిఎస్పీ టోకరా

### ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు

### అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు

**విశాఖపట్నం,ఫిబ్రవరి7** : పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి లక్షలు కొట్టేశాడో దుర్మార్గుడు. చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ(డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక్ ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ పీఎస్‌లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్త్ టౌన్ పీఎస్‌లలో చీటింగ్, ఎక్స్‌టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక్ సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు. నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా, నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయా అని ఆరా తీస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

### ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కెటిఆర్

### ప్రమాదంపై అనుమానాలున్నాయని ఎక్స్ వేదికగా వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి 7 : హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ÷రిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

# క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

- ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు
- ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్
- శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 7** : అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో టెక్నాలజీ రంగంలో విప్లవం సాధించామని, ఇప్పుడు క్వాంటమ్‌తో మరింత ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఇక్కడి పరిశోధనలు ప్రపంచానికి దిక్సూచి అవతాయనడంలో సందేహం లేదన్నారు. ఇకపోతే రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం అని వివరించారు. వాజ్‌పేయ్ హయాంలో హైటెక్ సిటీ.. హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరామని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఐటీశాఖను మంత్రి లోకేశ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 16న బిల్‌గేట్స్ అమరావతికి వస్తున్నారని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

---------------

## కాంగ్రెస్ రెండున్నరేళ్లలో అభివృద్ధి శూన్యం

### గజ్వేల్ ప్రచారంలో మాజీమంత్రి హరీష్ రావు

సిద్ధిపేట,ఫిబ్రవరి7(ఆర్ఎన్ఎ): రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని.. రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లకు రేవంత్‌రెడ్డి ఇప్పుడు రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారని, బీఆర్ఎస్ ఇచ్చిన పథకాలనే ప్రారంభించారని హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం పాల ధరలు, జీఎస్టీలు పెంచింది తప్ప.. చేసిందేమీలేదని విమర్శించారు.
ఎన్నికలు వస్తే పైసలు బాగా పంచుతారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజా సమస్యలను తాను పరిష్కరించానని.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరెన్ని పైసలిచ్చినా, కాళ్లు మొక్కినా సరే.. బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటువేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## హుస్నాబాద్ అభివృద్ధి పక్కా ప్రణాళిక

### మున్సిపల్ ప్రచారంలో మంత్రి పొన్నం

సిద్ధిపేట,ఫిబ్రవరి7(ఆర్ఎన్ఎ): సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. 3, 4, 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ.. తనను ఒకసారి ఎంపీగా ఎన్నుకుని పంపితే.. తెలంగాణ కోసం గొడవపడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ ఊరు ముఖం తెలియని వ్యక్తి కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'నేను శాసనసభ్యుడిని.. నన్ను రారా, పోరా అంటున్నారు.. బిడ్డా! పొలిమేర కూడా దాటనివ్వను' అని పొన్నం హెచ్చరించారు. హుస్నాబాద్ అభివృద్ధిపై చర్చకు రావాలని ప్రత్యర్థులకు మంత్రి పొన్నం సవాల్ విసిరారు. సిద్ధిపేట, వరంగల్‌ను మించి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. పదేళ్ల క్రితం తమ హయాంలోనే శాతవాహన యూనివర్సిటీ వచ్చిందని.. మళ్లీ పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంజినీరింగ్, లా కాలేజీలు వచ్చాయని పేర్కొన్నారు. హుస్నాబాద్‌కు కరీంనగర్‌తో తల్లి పేగు సంబంధం ఉందని, దానిని బలవంతంగా సిద్ధిపేటలో కలిపారని విమర్శించారు. నాడు సీఎం.. పీసీసీ హోదాలో హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్‌లో కలుపుతామని చెప్పారని, ఆ బాధ్యత తనదేనని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారని, కుర్చీలు వేసుకుని ఆ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఏడాది క్రితం హుస్నాబాద్‌కు వచ్చినవారు ఇప్పుడు చూస్తే 'ఇది మా హుస్నాబాదేనా' అనేలా మార్పు తెచ్చామని మంత్రి చెప్పారు. హుస్నాబాద్ అభివృద్ధి కావాలనుకునే వారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రభాకర్ కోరారు.

## విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

### పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




విశాఖపట్నం,ఫిబ్రవరి 7 : విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలన



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 7,( చట్టం బ్యూరో) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన ఫారాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, 8వ తేదీ ఆదివారం కూడా ఓటు హక్కు వినియోగించుకో వచ్చని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కునేవారు సంబంధిత ఫారాలు అన్ని జత చేసి తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు.
పరిశీలనలో నోడల్ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## క్వాంటమ్ కంప్యూటింగ్‌కు కేంద్ర సహకారం

### టెక్నాలజీ అభివృద్ధిలో కీలకం కానుందన్న కేంద్రమంత్రి

అమరావతి,ఫిబ్రవరి 7(ఆర్ఎన్ఎ): నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కేంద్రం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో జితేంద్రసింగ్ మాట్లాడారు. ఈ పునాది రాయి.. దేశ క్వాంటమ్ మిషన్‌కు మూలం కానుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీ త్వరగా అందిపుచ్చుకుంటోంది. డీప్ సీ మిషన్‌కు త్వరగా అనుమతులు ఇచ్చాం. 2024 తర్వాత ప్రతి చోటా క్వాంటమ్ టెక్నాలజీ పదమే వినిపిస్తోంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా వైద్యరంగంలో పెను మార్పులు వస్తాయి. క్వాంటమ్ మిషన్ అన్ని రంగాల్లో కీలకం కానుంది. అందుకే నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు రూ.6వేల కోట్లు కేటాయించాం అని కేంద్రమంత్రి వివరించారు. ఆవిష్కరణ సమయంలో అన్నీ చిన్నగానే కనిపిస్తాయి. కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది ఆ ఆవిష్కరణల విలువ ఏమిటో అని అన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్.. కమ్యూనికేషన్‌లోనూ కీలక మార్పులు తేనుందని కేంద్రమంత్రి తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 2047 నాటికి అభిశృద్ధి చెందిన దేశంగా భారతం

### వికసిత్ భారత్ బడ్జెట్ 2026 ముఖాముఖిలో కేంద్ర మంత్రి

విజయవాడ,ఫిబ్రవరి 7 : భారతదేశాన్ని 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర బ్జడెట్ 2026 రూపొందించబడిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. శనివారం ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన 'వికసిత్ భారత్ బడ్జెట్ 2026' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో జరిగిన ఈ చర్చా కార్యక్రమంలో బడ్జెట్ విశేషాలను, ఏపీ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటమ్ టెక్నాలజీస్ హబ్' అమరావతిలో ఏర్పాటు కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర సాంకేతిక ముఖచిత్రాన్ని మార్చివేయడమే కాకుండా, భవిష్యత్ పరిశోధనలకు వేదికగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్లో మూడు కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర మంత్రి వివరించారు.. వీటిలో దేశీయ ఉత్పత్తి ముఖ్యమైనదన్నారు. అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధించడం కోసం దేశీయంగా వస్తువుల తయారీని ప్రోత్సహించడం. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' నినాదంతో సమాజంలోని ప్రతి వ్యక్తిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు.
భారతదేశాన్ని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే క్రమంలో కేంద్రం భారీ అడుగులు వేస్తోందని ఇరువురు నేతలు తెలిపారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్ హబ్‌ల నిర్మాణం కోసం రూ.40,000 కోట్లను కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో సౌత్ కొరియన్ కంపెనీలు ఇప్పటికే రూ.749 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం శుభపరిణామమని కేంద్రమంత్రి అన్నారు. 'వికసిత భారత్' కల సాకారం కావాలంటే 'వికసిత ఆంధ్రప్రదేశ్' నిర్మాణం కూడా అంతే ముఖ్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

### బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు

రాయపూర్,ఫిబ్రవరి 7(ఆర్ఎన్ఎ): మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ÷ాగా, బిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కా÷-డ్గ÷క్స్ వైర్లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావాసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా Explore the Pride of India అవగాహన సదస్సు



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 7,( చట్టం బ్యూరో) :** విద్యార్థుల్లో దేశభక్తి పట్ల అవగాహన పెంపొందించడం, అలాగే వివిధ దేశాల గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు.
స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ ప్రైమరీ పాఠశాల క్యాంపస్‌లో స్ఫూర్తిదాయకంగా ఏర్పాటు చేసిన Explore the Pride of India అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు దేశం పట్ల విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వారి జ్ఞానం మరింత పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి పాఠశాల పాఠ్య ప్రణాళికలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను మరింత సృజనాత్మకంగా రూపొందించి అమలుపరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి నేర్చుకున్న అంశాలను ఎప్పటికప్పుడు విశ్లేషించి వాటిపై పట్టు సాధించాలని అన్నారు.
సామాజిక అవగాహన కలిగి ఉండడం ద్వారా ఎన్నో అవకాశాలు లభించడమే కాకుండా, వివిధ పోటీ పరీక్షల్లో కూడా ఘన విజయం సాధించవచ్చని తెలిపారు. అలాగే దేశ స్వాతంత్ర్యాన్ని అందించిన నాయకుల చరిత్రను తెలుసుకోవడం ద్వారా వారి స్ఫూర్తిని పొందడమే కాకుండా, లక్ష్య సాధనకు మరింత ప్రేరణ కలుగుతుందని పేర్కొన్నారు.
ప్రతి విద్యార్థి కనీస బాధ్యతగా వివిధ నాయకుల గురించి అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రూరల్ పోలీసుల ఆధునిక సాంకేతికతతో మిస్సింగ్ వ్యక్తి గుర్తింపు




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఫిబ్రవరి 7 ,(చట్టం బ్యూరో) :** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో విజయవంతంగా గుర్తించినట్లు తెలియజేయడమైనది.
మూడు సంవత్సరాల క్రితం, తన భార్య అనూషతో ఉన్న అపోహల కారణంగా, మిస్సింగ్ వ్యక్తి పస్తం సురేష్, తండ్రి: రాజయ్య, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: బేడ బుడిగజంగం, నివాసం: గౌతమీనగర్, గోదావరిఖని, తన అత్తవారి ఇంటి నుండి (దుర్షేడ్ గ్రామం) స్వచ్ఛందంగా వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు. ఆ రోజు నుండి కరీంనగర్ రూరల్ పోలీసులు స్థానిక విచారణలు, సాంకేతిక విశ్లేషణ, అంతర్రాష్ట్ర సమన్వయం ద్వారా నిరంతరంగా మరియు కఠినంగా ప్రయత్నాలు చేశారు. విచారణలో భాగంగా మిస్సింగ్ వ్యక్తి విశాఖపట్నం మరియు తరువాత నేపాల్ దేశంలోని కాఠ్మండు ప్రాంతాలలో నివసిస్తున్నట్లు గుర్తించడమైనది.
నిరంతర ఫాలోఅప్ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమర్థవంతమైన సమన్వయంతో మిస్సింగ్ వ్యక్తిని నేపాల్ దేశం లోని కాఠ్మండులో విజయవంతంగా ట్రేస్ చేయడం జరిగింది. ఈ రోజు మిస్సింగ్ వ్యక్తి తానే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు హాజరై, సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించబడినది. ఈ కేసును శ్రీ ఎ. నిరంజన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షణలో సాంకేతికత ఆధారంగా విజయవంతంగా పరిష్కరించడమైనది. కరీంనగర్ రూరల్ పోలీసులు ప్రజల భద్రత పట్ల తమ నిబద్ధతను మరోసారి చాటుతూ, మిస్సింగ్ కేసులపై సాంకేతికతను ఉపయోగించి కఠిన చర్యలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నారు.


## కెసిఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు

### రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి7 : మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతో మాత్రమే మున్సిపాలిటీ అభివృద్ధి చెందటానికి మార్గం





### 2, 4,19 వ వార్డుల ప్రచారంలో మద్దినేని స్వర్ణకుమారి మల్లిబాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో చట్టం న్యూస్ పిబ్రవరి 07 :** అధికార పార్టీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం నుండి అధిక నిధులు రావడం జరుగుతుందని, స్థానిక మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని, కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్ ఓటర్లను ఉద్దేశించి పిలుపునిచ్చారు. తొలిసారి జరిగే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచార పర్వం వివిధ రాజకీయపక్షాల నడుమ జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి మంత్రంతో ప్రచారం నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా శనివారం నాడు మద్దినేని స్వర్ణ కుమారి, మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 2,వ వార్డ్ ఏనుగు స్వరూప, 4వ వార్డు బోయిన కుమారి 19వ వార్డు మల్లాది శిరీష ల గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం ముమ్మరంగా సాగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా 12 గ్రామాలను
ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయించిన ఘనత మన మంత్రివర్యులు, మనందరి ఆప్తుడు పొంగులేటి శ్రీనన్న వలనే సాధ్యపడిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అహంకారంతో, అవినీతితో తెలంగాణ తల్లిని అగౌరవపరిచిందని, పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి తెలంగాణ ఏర్పడక ముందు మూడు లక్షల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పులుగా చూపించి నిలువు దోపిడీ చేసిందని, ఇన్నాళ్లు అభివృద్ధి చేయలేని వారు ఈరోజు వచ్చి అభివృద్ధి చేస్తామంటే నమ్మవద్దని, చేపల చెరువు వద్ద దొంగ జపం చేసిన కొంగ మాదిరిగా బిఆర్ఎస్ ప్రచారం చేస్తుందని ఈ నియోజకవర్గం లో అన్నింటికంటే ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా మంజూరయ్యాయని, ఎన్నికల అనంతరం రాజీవ్ గృహకల్ప, ప్రాంతాన్ని, గొల్లగూడెం ముత్తగూడెం బారుగూడెం గ్రామాలను శీనన్న ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఎర్రజెండా సోదరులు కూడా ఆలోచించాలని, ఏనాటికైనా మత విద్వేషాలకు మనమంతా వ్యతిరేకమేనని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుల అభ్యర్థులు ఏనుగు స్వరూప,బోయిన కుమారి, మల్లాది శిరీష, నాయకులు బోయిన సంగయ్య మల్లాది మల్లయ్య, ఏనుగు మహేష్, చేతుల నాగేశ్వరరావు, మెండే వెంకటేష్, గజ్జి సూరిబాబు, తుప్పాటి రవికుమార్ కన్నెబోయిన సీతారాములు, చీకటి శ్రీను,కళా రెడ్డి సత్యనారాయణ, రాజేష్ కిషోర్ రెడ్డి, బోయిన సాయికుమార, మోషన్ ఖాన్ వెంకటేష్ యాదవ్ ప్రతాప్ మరియు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సైబర్ నేరాల నివారణకు అవగాహన ఒక్కటే మార్గం..





### అత్యాశకు పోయి ఇబ్బందుకు లోనూకాకూడదు..

**సంగారెడ్డి జిల్లా బ్యూరో చట్టం న్యూస్ :**
సైబర్ నేరాల నివారణకు జిల్లా పోలీసులతో కలిసి నడవండి.. :జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.
ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలలో ఆన్‌లైన్ మోసాలు అతిపెద్ద సమస్యగా మారాయి. సైబర్ నేరాల నుండి ప్రజలను రక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, సైబర్ సెక్యూరిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో "సైబర్ జాగృత దివాస్", ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గడిచిన సంవత్సర కాలంలో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 1050 సైబర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన రూ. 35.72 కోట్లలో నుండి రూ. 7.36 కోట్లను హోల్డ్ చేసి, తిరిగి బాధితులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించి కొత్త పద్ధతుల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని అనవసర లింక్ లను ఓపెన్ చేసి, ఇబ్బందులకు గురి కావొద్దని అన్నారు. ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విధ్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు.
డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవ్యయం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచిత్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, ఖజూని ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cyber-crime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని ఎస్పీ గారు సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుంది







### ఇల్లందు మున్సిపల్ 11, 12,13 వ వార్డులలో ఎన్నికల ప్రచారంలో మల్లి బాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో (చట్టం న్యూస్) పిబ్రవరి 07 :** కాంగ్రెస్ పార్టీ హయాంలో మాత్రమే పల్లెలతో పాటు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ ప్రాంతాలకు చేసింది ఏమీ లేదని, ఇల్లందు 12వ వార్డు అభ్యర్థి సోదరీమణి రంప రమ్య ని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.

ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గత మూడు రోజుల నుండి పర్యటిస్తున్న మల్లి బాబు యాదవ్ శుక్రవారం నాడు 11 12 13 వార్డులలో ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలోని అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని, బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని విస్మరించిందని, పది సంవత్సరాలపాటు పరిపాలించి తెలంగాణను నిలువు దోపిడీ చేసిందని, అలాంటివారు మళ్లీ వచ్చి అభివృద్ధి చేస్తామని చెప్పే మోసపూరితమైన మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కేవలం రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పారదర్శకంగా అనేక పథకాలను అవినీతికి తావు లేకుండా మంజూరు చేసిందని, మన మంత్రివర్యులు పొంగులేటి శ్రీ నన్న ప్రత్యేక శ్రద్ధతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నారని మల్లి బాబు యాదవ్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో 12వ వార్డు అభ్యర్థి రంప రమ్య, 11 13 వార్డుల అభ్యర్థులు వెంకటలక్ష్మి, సాయి సుధా జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ ధనియాకుల హనుమంతరావు,తోటకూరి శివయ్య, గింజల నర్సిరెడ్డి, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, దమ్మాలపాటి సత్యం, శంకువార్ మోహన్, శంకువార్ రాజు, నన్నే బోయిన రవి, వెంకన్న మద్ది జంపయ్య బంటు ఐలయ్య యాదవ్ పెద్ది ని హరిబాబు , గుండెపాక కిరణ్ ఆముదాల శ్రీనివాస్, బాల ప్రసాద్, కె.మధు, ఎర్రం కుమార్ ఇసుకపల్లి శ్రీనివాస్, కోపెల్ల రవి గంగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.
------------

95814 19999 చట్టం సాహితీ లోకం

## నమ్మలేని వాస్తవాలు..!

నా పయనంలో
అలసిన కాలంలో
ఆలోచన పర్వములో
విశ్లేషణ మార్గంలో
కనిపిస్తున్నాయి
నమ్మలేని వాస్తవాలు
లోతైన సంఘర్షణలు.
మనసు ఉరకగా
ఓపిక వద్దనగా
ఆగి ఆగి సాగిన కాలం
ఆపదలు దాగిన సమయం
ఆత్మీయుల ఆపన్నహస్తం
అండగా నిలిచిన స్నేహం
అన్ని గుర్తొస్తున్నాయి
కనుల ముందు కనిపిస్తున్నాయి.
ఏమో ఏ వంచన జరిగిందో
ఏ కుట్ర ముంచిందో
ఏ కోపం గెలిచిందో
ఏ నీడ కాపాడిందో
బయటకు తెలియదు
బయట పడలేదు.

కానీ
నన్ను నడిపింది
నా విశ్వాసం పెంచింది
భయాన్ని పోగొట్టింది
భరోసా కల్పించింది.
ఆత్మవిశ్వాసం వెన్నుతట్టగా
మనో ధైర్యం తోడు నిలిచింది
ముందుకే సాగమన్నది
వెనకడుగు వెయ్యకన్నది.

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం



95814 19999 చట్టం సాహితీ లోకం

## భ్రమ



మేలిమి బంగారం అనుకొని
గుండెల్లో పెట్టుకున్నాను
అదే గుండెను చీలుస్తుంటే
అప్పుడు తెలిసింది నాకు
అది బంగారం కాదు
అది ఒక గాజుముక్కని.

మొదటిసారిగా అనుకున్నాను
నేనిన్నాళ్ళు అదే భ్రమలోనే
బ్రతుకుతున్నాను అనిపించింది
నాకు అదే చివరిరోజు అయ్యిందని.


నువ్వు నమ్మినవాళ్ళు మోసం చేస్తే
నువ్వు కుమలి పోవద్దు
అలా గుడ్డిగా నమ్మడం మాత్రం
అది నీ తప్పేనని అంగీకరించు.

ఇక్కడ ఎవరు ఎన్ని చేసినా
ఆపైవాడు మాత్రం చూస్తూ
అన్నీ గమనిస్తూ ఉంటాడు
ఇన్నాళ్లు నువ్వు చేసిన
తప్పులు, ఒప్పులు మాత్రం
సరిచేయకుండా నిన్ను వదిలిపెట్టడు.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
సెల్ : 9866179385

95814 19999 చట్టం సాహితీ లోకం

## బలగమే బలం



మనిషికి బలగమే బలం
అది లేకుంటే జీవితానికి లోటే.
ఎంత శక్తి ఉన్నా ఒంటరిగా నడిస్తే
అడుగులు ముందుకెళ్లినా మనసు మాత్రం
వెనకే నిలిచిపోతే.

ప్రతి ఇంట్లో సమస్యలుంటాయి
ప్రతి సందర్భంలో చిన్నాచితకా
విభేదాలుంటాయి.
కొన్ని వినీ విననట్టు
చూసి చూడనట్టు ఉండాలి
కొన్ని నచ్చకపోయినా అంగీకరించాలి
అతి అవసరమైతే తప్ప విభేదించడం
తగ్గించాలి.
మనిషి పెద్దరికం కుటుంబాన్ని కలుపడంలోనే
ఉందని గ్రహించాలి.

కష్టాలు వచ్చిన వేళ
భుజం తట్టే మనిషి ఉంటే
చీకటి కూడా వెలుగై మారుతుంది
ఒక మాట ధైర్యం చెబితే
నిస్సహాయత కూడా నమ్మకంగా మారుతుంది

పొద్దున ఉదయించే సూర్యుడికీ
ఆకాశం తోడుగా ఉండాలి,
మనిషి విజయానికి కూడా
మనసులు తోడుగా ఉండాలి.

సంపదలు, హోదాలు ఎన్నొచ్చినా
మనసుకు నిలిచేది మనుషులే,
అడుగు జారినప్పుడు నిలబెట్టేది
అదే మన బలగమే.

అందుకే జీవితం చెబుతున్న సత్యం ఒకటే
పక్కన నిలిచే మనుషులు ఉంటేనే
మనిషి నిజంగా బలవంతుడు,
ఎందుకంటే
మనిషికి బలగమే అసలైన బలం.

రామడుగు వేణుగోపాల్
దోహా , ఖతార్ (మంథని )

# అగ్ని ప్రమాదానికి గురైన ట్రావెల్స్ బస్సు

## డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ముప్పు

విజయవాడ,ఫిబ్రవరి7 : ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న ఈ బస్సులో ఒక్కసారిగా వెనుక భాగంలో మంటలు వ్యాపించాయి. బస్సు వెనుక నుంచి పొగలు, మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్.. వెంటనే అప్రమత్తమయ్యాడు. పరిస్థితి ప్రమాదకరంగా మారుతున్నట్లు అర్థం చేసుకున్న డ్రైవర్.. బస్సును రోడ్డు పక్కకు ఆపి, అందులో ఉన్న ప్రయాణికులను తక్షణమే కిందకు దించాడు. అప్పటికే మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం.

95814 19999 చట్టం సాహితీ లోకం

## మమతల సిరులు కురిపించే మయూరి



నీ రాకకై ఎదురు చూసాను
నీ కొరకై వేసి వున్నాను
నీడను చూసి నువ్వు వచ్చావనుకొన్నాను
అది నిజమని భ్రమపడినాను

ఎన్ని జన్మల పుణ్యఫలం
నీ మది గెలవడం అనేది
నీ చేతి లో వుంది అదృష్ట రేఖ
నీ చూపు లోనే వున్నది మాయాజాలం ...

నీ రూపు రేఖలు
ఇంద్రధనస్సు ల కాంతి కిరణాలు
నీ సోయకన్నుల ప్రచురించును
చల్లని వెన్నెల కిరణాలు...

నీ అంది అందని అందాలు
విరబూసిన లేత గులాబీ రేకులు
నీ అందచందాల ముందు
అప్సరసల సౌందర్యాలు దిగదుడుపే కదా...!

నా కన్నుల్లో నువ్వే
నా హృదయం లో నువ్వే
నా అంతరంగం లో వెలుగులు నింపే
అనంత వాహినివి నువ్వే..నువ్వే...

చూపులతో ఖైదీ చేసి
మాటిమాటికీ మనసులో దూరి
మనసును కుదరుబడకుండా చేసి
కుందనపు బొమ్మలా మెరిసి...

అంతరంగం లో అనురాగాలు నింపుతూ
అందతూ అందకుండా దూరముగా వుంటూ
మమతల సిరులు కురిపించే మయూరి
నీకు ఇదే నా కవితాంజలి...

రచన:- వేనాప
భవాని నగర్ కోదాడ
98484 32533

95814 19999 చట్టం సాహితీ లోకం

## వెయ్యేళ్ల మన తెలుగు - 3



(తేటగీతి పద్యములు)

1.
కవిత రూపమెంతగ మారి, కావ్య జలధి
అలలు నెంతెగసిపడిన, నవని కవిత
లెన్ని కుదుప, దెనుగుపద్యమెన్న మిన్న!
పావనసుధాంబుధి! తెలుగు భాష మనది!

2.
కొబ్బరాకుల యందాలు, కోకిలములు!
కమ్మనైన తేటతెనుగు కావ్య సుధలు!
వేకువై మేలు కొలుపును వెక్కసముగ
పావనసుధాంబుధి! తెలుగు భాష మనది!

3.
గోనబుద్ధుని ద్విపదల కులుకు కనరె
మంచన కథలు బాలల మదికివిందె
పద్యమాచమించ తెలుగు పాద్యమయ్యె
పావన సుధాంబుధి! తెలుగు భాష మనది!

4.
సంప్రదాయ తెన్గుదనంబు, సంప్రదాయ
తెన్గు సారంబు, హారంబు, దేవళంబు,
తెలుగు శాశ్వతంబు, మనకు దివ్య వరము!
పావన సుధాంబుధి! తెలుగు భాష మనది!

5.
అట్టి తెనుగునెల్లప్పుడు నమితముగను
మనము వాడుక జేయగ మాసిపోదు
కాల సర్ప కోరల యందు క్రాగిపోదు
పావన సుధాంబుధి! తెలుగు భాష మనది!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య (టెక్కలి)
శ్రీకాకుళం జిల్లా

95814 19999 చట్టం సాహితీ లోకం

## పితృదేవతల ఆశీస్సుల చల్లదనం



వేణుగోపాల లక్ష్ముల సుకృతమై ఈ ధరపై
వెలిసింది
వంశ మూలాల పుణ్యఫలమై సంస్కారమై
నిలిచింది
పితృదేవతల ఆశీస్సుల చల్లదనం మీ దరికి
చేరింది
మాతృమూర్తి హృదయమే మీలోన
ప్రతిబింబించింది

శాస్త్ర పరిశోధనలో స్వర్ణ పతకమే మీకు
దక్కింది
ఫార్మా రంగ క్లినికల్ పరిశోధనలో మేధస్సు
పెంచింది
దేశ ఆరోగ్య భద్రతలో మీ వంతు బాధ్యత
తెలిసింది
నిర్వహణ శిఖరాలను అధిరోహించిన కీర్తి
దక్కింది

మీ బోధనా మాధుర్యం విద్యార్థుల భవితకు
తోడు
పాఠ్య ప్రణాళిక డిజైన్ ప్రతిభకు సాటి రారు
ఎవరూ
కార్పొరేట్ ట్రైనర్‌గా మీ సేవలకు అలసట
లేదు
విద్యా వికాస సారథిగా మీకు లేరెవరూ
సరిజోడు

ఘంటసాల గానామృత వారధివై కళకు
ప్రాణం పోశారు
స్వర సంగీత డిప్లొమాలో స్వర్ణమునే గెలిచి
చూపారు
స్వరామృతధారతో గాన వైభవాన్ని విశ్వాన
చాటారు
సీఈఓ బాధ్యతలో తెలుగు జాతికే గర్వము
తెచ్చారు

సేవా పథాన సామాజిక శ్రేయస్సును మీరు
కోరారు
శరశ్చంద్ర ట్రస్ట్ ద్వారా యువతకు
ఉపాధినిచ్చారు
మహిళా సాధికారతకై నిత్యం కృషిని మీరు
చేశారు
మానవత్వపు పరిమళాన్ని పదిమందికీ
పంచారు

శాస్త్ర సంగీతములలో రెండు కళ్ళుగా మీరు
మెరిశారు
జ్ఞాన ప్రచారమే జీవన గమనమని
ముందుకు నడిచారు
అంకిత భావమే అక్షర పాఠమని ఈ
లోకానికి చూపారు
శివ రమ్య మీ జీవనశైలి అందరికీ
ఆదర్శంగా నిలిపారు.

రచన: బిటవరం శ్రీమన్నారాయణ,
ఎలుకుర్తి హవేలి, వరంగల్.

95814 19999 చట్టం సాహితీ లోకం

## పాలిచ్చే గోమాత...ఆ పరమాత్మ..?



జననం మరణం
ఆకాశ తీరాల్లా మనకు
అందని అంచులే...
మధ్య జీవితం మాత్రం
మన చేతుల్లోని
మట్టి గిన్నెలా మన ఆకారమే...

బాల్యం
మొగ్గపై మెరుస్తున్న
మంచుబింధువే...
యవ్వనం
మెరిసే మెరుపే
ఉత్సాహపు ఉరుమే...
వృద్ధాప్యం
సాయంత్రపు
సూర్యాస్తమయంలా
నిశ్శబ్ద సౌందర్యమే...

మన భక్తి...
దీపస్తంభంలా
దారిచూపే వెలుగైతే...
మన శక్తి...
సంద్రాన ఎగిసిపడే అలలా
అంతులేని ఉప్పెనైతే...
మన సహనం
భూభారం మోసే మహత్తైతే...

మన సమయస్ఫూర్తి
గడియారపు ముళ్లులా
క్షణాన్ని పట్టే కర్తవ్యమైతే...
మన సమయపాలన
రైలు పట్టాల్లా గమ్యానికి
నడిపే నియమమైతే...
మన నీతి
తులసి దళంలా
పవిత్ర పరిమళమైతే...

మన నిజాయితీ
నిర్మల జలధారలా
పారే పారదర్శకతైతే...
మన మానవత్వం
మల్లెపూల హారంలా
హృదయాన్ని
అలంకరించే గుణమైతే...

మన సాధన
రాతిని చెక్కే శిల్పి
శ్రమయుక్త యత్నమైతే...
మన నిర్ణయం
విల్లు విడిచిన బాణంలా
లక్ష్యాన్ని ఛేదించే ధైర్యమైతే...

ఒక్కోసారి ఈ జీవితం
ఒక విజయగీతమై
వసంత గాలిలా
హాయిగా తాకుతుంది,
ఒక అపజయమై
రాలని వర్షపు చినుకులా
నేలను నిస్సారం చేస్తుంది...

ఒక చిరునవ్వై
చిరుదీపమై మదిని
పరవశింపజేస్తుంది...

ఒక కన్నీటిధారై
ఒక మేఘగర్జనై
హృదయాన్ని
బద్దలు చేస్తుంది
ఒక సుందర
స్వప్నమై స్వర్గమై
మంచితనపు పూదోటలా
సువాసనలు వెదజల్లుతుంది
ఒక నరక కూపమై రగిలే
దురాలోచనల అగ్నికణాలతో
మనల్ని దహించివేస్తుంది...

ఇదంతా మన చేతుల్లో విత్తనాలై
ఫలించే పూమొక్కల ప్రతిఫలమే...

భగవంతుడే అనుగ్రహిస్తే
మనోహరమైన
మంగళకరమైన
శుభసమయం
గోమాతలా వరప్రసాదమే...
అది సద్వినియోగమైతే
ఆ గోమాత నుంచి పాలు
పితికే రైతులం మనమే
అది ఓ సువర్ణావకాశమైతే
పాలకుండనందుకుని పాలు
పితికి సేవించడం మన భాగ్యమే...

ఔను పాలిచ్చే గోమాత
ఆ పరమాత్మే...ఈ జీవితం
ఒక అద్భుతమైన వింతే...
అది ప్రతిఉదయం పుట్టే
చిక్కుముడుల ప్రశ్నాపత్రమే...
ప్రతి జవాబు మన కర్మలతో
లిఖించే వినూత్న వింతగాథే..!

రచన:
కవిరత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



95814 19999 చట్టం సాహితీ లోకం

## మౌనమె నీ బాస, ఓ మూగ ఎనసా!



మౌనమే నీ బాస, ఓ మూగ మనసా! గుప్పెడు మనసు.
కలతల నుండి కాసింత విరామం కోసం మనసు ఆశ్రయిస్తుంది, మౌనం.
అసలు నోటితో మాటలాడకపోవడం మాత్రమే కాదు మౌనం అంటే..
మనతో అంతర్గతంగా, మనలో మనం మాట్లాడుకోవడం కూడా మౌనమే.
మన శారీరక ,మానసిక శక్తి సామర్థ్యాల వృధా కాకుండా చూసుకోవడం, మౌనం.
ఒక సమస్యకు సరైన పరిష్కారాలు లభించినప్పుడు ఆశ్రయం, మౌనం.
ఎదుటి వ్యక్తి కఠినమైన ప్రవర్తనకు నొచ్చుకున్న మనసు మాట్లాడే భాష మౌనం.
ఒక్కోసారి మన మౌనముద్ర అవతలి వారిని ఎంతో భయపెడుతుంది.
మరోసారి కొందరి మౌనముద్ర, కొన్ని సమస్యలను తేలికగా పరిష్కరిస్తుంది.
మౌనం కాకూడదు నిష్క్రియా పరత్వము నకు సదా సూచిక.
ద్రౌపదీ వస్త్రాపహరణ సమయంలో భీష్మ, ద్రోణుల మౌనం భగవానుని ఆగ్రహం.
మౌనంగా చేసే తపము ,ఒక్కోసారి మేధస్సులో చేస్తుంది బుద్ధి వికాసము.
మరొకసారి మౌనముద్ర చేస్తుంది, మన అంతర్గత శక్తులను ఉద్దీపనము.
మానవుడు ఉద్దేశపూర్వకంగా పాటించే నిశ్శబ్ద ఆయుధము, మౌనము.
మనకు ఉన్నాయి ఎన్నో భాషలు. అది ప్రత్యేకమైనది మౌనభాష, మౌనముద్ర.
ఎటువంటి పరిస్థితుల్లోనైనా మౌనం , సర్దుబాటుతో కొంతవరకు అంగీకారం.
ఏది ఏమైననూ కొన్నిసార్లు పాటించే మౌనం, అతిపెద్ద తిరస్కారం.
మనసుకు శాంతిని కల్పించే పాప పరిహారంలో భాగం, పవిత్రమైన తపం మౌనం.
మాట్లాడటం అవసరం లేనప్పుడు చాలా మేలు చేస్తుంది, మనం పాటించే మౌనం.
ఉపవాస ,జప, పశ్చాత్తాప, శాంతులతో పాటు అతి ప్రధానమైనది మౌనం.
ఐహిక విషయాల నుంచి మనసును మళ్లించి అంతర్ముఖం చేసే వరమే మౌనం.
దక్షిణామూర్తిగా ఉన్న పరమేశ్వరుడు జ్ఞాన బోధ కోసం ఆశ్రయించిన మౌనముద్ర.
ఆదియోగిగా కైలాసవాసి , ఎప్పుడూ కనిపించే భంగిమ తపోమయ మౌనముద్ర.

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు,
ఎన్టీఆర్ జిల్లా

# చట్టం సాహితీ లోకం

## మౌన ముద్ర



మనసు ప్రశాంతతకు మౌనం పరమౌషధం.
మాటల్లో చెప్పలేని నిజాలు మౌనంలో దాగి ఉంటాయి.
అహంకారపు వేడిని చల్లార్చగలిగే అమృత హస్తం మౌనం.
విమర్శలు ఎదుర్కొనే సమయాన నోరు మెదపకుండా ఉండేందుకు అవసరం మౌనం.

మౌన ముద్రలో ఉండగలిగితే లభిస్తుంది మనిషికి అనంతమైన ప్రశాంతత.
వాదనలు జరిగే సమయంలో మౌన ముద్ర ఎంతో సహాయకారి.
భాషకు అందని పరమార్థాన్ని అందించగలిగేదే మౌన ముద్ర.
అలసిన మనసుకు ప్రశాంతతనొసగే శీతలీకరణ యంత్రం మౌనం.

అన్నిచోట్ల మౌనంగా ఉండడం సమాజంలో మంచిది కాదు.
అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్న వేళ మౌన ముద్ర అసమంజసం.
ఏ జీవికి ఇవ్వని మాటను భగవంతుడు మనకు ఇచ్చిన వరం.
దానిని అవుసరమైన వేళ సద్వినియోగం చేసుకోవడం మనం చేయవలసిన పని.
సమస్యల పరిష్కార సమయాన మౌనంగా ఉండటం ఉత్తముల లక్షణం కాదు.

పరుషపు మాటలతో ఇతరుల మనసు నొప్పించడం అమానుషం.
కలహాలకు తావీయకుండా మృదుమధురంగా మాట్లాడటం మంచి వారి లక్షణం.
కొన్ని సందర్భాల్లో మాట్లాడకుండా మౌన ముద్రలో ఉండటం అందరికీ శ్రేయస్కరం.
మౌన ముద్రలో ఉన్న సమయాన ఏకాగ్రత సాధ్యపడి సమస్యల పరిష్కారానికి దోహదమవుతుంది.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో, షార్, శ్రీహరికోట

# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'

## ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న అనిల్ రావిపూడి



శివాజీ – లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 12 నుంచి ఈటీవీ విన్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా సినిమాలో హీరోలే నాకు దేవుళ్లు. వాళ్లను అలానే చూస్తాను. ఈ సినిమాలో లయ కొత్తగా కనిపించనున్నారు. శివాజీ సినిమాను ఎంత ప్రేమిస్తారో అందరికీ తెలిసిందే. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అందరినీ నవ్విస్తుంది. ఈ ఈవెంట్‌కు పిలవడం కోసం శివాజీ ఫోన్ చేసినప్పుడు ఒక మాట చెప్పాడు. 'ఈసారి జాగ్రత్తగా మట్లాడతాను' అని చెప్పారు. కచ్చితంగా వస్తానన్నాను' అని అనిల్ రావిపూడి అన్నారు. ఈ సినిమా నవ్విస్తుందా.. భయపెడుతుందా? అనగా..నవ్విస్తూ.. భయపెడుతుంది. చివరి వరకూ ఉత్కంఠ ఉంటుందని శివాజీ అన్నాడు. 50ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా నిర్మాతగా మారే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అంటే.. అనిల్ రావిపూడి హీరోగా చేస్తే.. నేను నిర్మాతను అవుతా. ఎందుకంటే అనిల్ మల్టీటాలెంటెడ్ అని కితాబునిచ్చారు. నా కెరీర్ పూర్తయిందని అనుకున్నాను. ఆ సమయంలో ఓటీటీ వచ్చింది. అలా మరోసారి నా కెరీర్ ఊపందుకుంది. నా 30 ఏళ్ల కెరీర్‌లో నేను నటించిన అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. 99 శాతం విజయం సాధించాయని శివాజీ అన్నాడు. నేను ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు ఇలా ఉంటుందని అనుకోలేదు. తన కుటుంబం కోసం ఏమైనా చేసే పాత్ర ఇది. అందుకే అలా అనిపిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాక మీరు అనుకున్న పాత్రలు రావడం లేదనే బాధ ఏమైనా ఉందా? సక్సెస్ ఉంటే ప్రతి మనిషికి కచ్చితంగా ఎనర్జీ వస్తుంది. ఆడియన్స్‌కు మన నటన నచ్చుతుంది అని అర్థం అవుతుంది.

# చట్టం చిత్రం

# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ

## అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో




టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది. జపాన్‌లో ప్రభాస్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్, ముఖ్యంగా 'బాహుబలి' తర్వాత ఏర్పడిన ఆదరణ, ఈ గుర్తింపుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ వార్త బయటకు రాగానే సోషల్ మీడియా వేదికలపై ప్రభాస్ అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.

# పవన్ అభిమానులకు డబుల్ ధమాకా


## వచ్చేనెలలో ఉస్తాద్ విడుదలతో పాటు కొత్త మూవీకి రెడీ

పవన్ కళ్యాణ్ అభిమానులకు వచ్చే నెల నిజంగానే డబుల్ ట్రీట్ కానుంది. ఒకవైపు ఆయన హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు కొత్త సినిమాకు కూడా శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే నెలలో ఆయన కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రారంభం కానుంది. ఉగాది సందర్భంగా మార్చి 19న పవన్ కళ్యాణ్ –సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రానికి పూజా కార్యక్రమాలు
జరగనున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాకు రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ తొలి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.
ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కనిపిస్తున్న స్టైలిష్ లుక్ కూడా ఈ సినిమాకోసమే రెడీ చేసినదేనని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంలో ముంబై గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్‌ను అదే తరహా పాత్రల్లో చూడాలని నేటి తరం ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఆ అభిరుచిని దృష్టిలో పెట్టుకుని మరోసారి గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్ కథనే ఎంచుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే ఈ సినిమా 'ఓజీ' కంటే కూడా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.
ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటీనటుల వివరాలు, ముఖ్యంగా విలన్ పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించే అవకాశం ఉందన్న ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.




# హైదరాబాద్‌లో దోమల బాధ

## సెటైరికల్‌గా కార్తికేయ వీడియో విడుదల



హైదరాబాద్ నగరంలో దోమల ఉధృతి ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ విషయంపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకపోవడంతో ఇదే విషయాన్ని సెటైరికల్‌గా తెలియజేశాడు రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ. ప్రస్తుతం కార్తికేయ ఒక సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నారు. అర్థరాత్రి జరుగుతున్న ఈ షూటింగ్‌లో దోమలు విపరీతంగా ఉండటంతో యూనిట్ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను వ్యంగ్యంగా చూపిస్తూ కార్తికేయ ఒక వీడియోను చిత్రీకరించారు. షూటింగ్ లైట్ల వెలుతురులో దోమలు గుంపులు గుంపులుగా తిరుగుతున్న దృశ్యాలను ఆయన కెమెరాలో బంధించారు. 'హైదరాబాద్ దోమలు మామూలుగా లేవు.. షూటింగ్ చేయడం కూడా కష్టమైపోతోంది' అనే అర్థం వచ్చేలా ఆయన చేసిన ఈ వీడియో చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. రాజమౌళి గారి సినిమాలో గ్రాఫిక్స్ లాగా ఈ దోమలు ఏంటి ఇంత భయంకరంగా ఉన్నాయి?' అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు హైదరాబాద్ మున్సిపల్ అధికారులను, ప్రభుత్వాని ట్యాగ్ చేస్తున్నారు. కార్తికేయ పోస్ట్ చేసిన ఈ వీడియో గంటల వ్యవధిలోనే వైరల్‌గా మారింది.


# జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ఎ గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.

# సిద్దూ జొన్నలగడ్డ కొత్త చిత్రం

## డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ




టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం

# చట్టం స్పోర్ట్స్

## పాక్ జట్టుపై దారుణంగా ట్రోలింగ్



ప్రపంచంలోని 14వ ర్యాంక్ జట్టు నెదర్లాండ్స్ మాజీ ఛాంపియన్ పాకిస్తాన్‌ను దాదాపు ఓడించినంత పని చేసింది. 2026 ఽ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లో పాకిస్తాన్ చివరి ఓవర్లలో అతికష్టమ్మీద నెగ్గింది. ఫహీమ్ అష్రఫ్ 19వ ఓవర్లో 24 పరుగులు సాధించడంతో పాక్ పరువు నిలిచింది. పాకిస్తాన్ జట్టు పొట్టి ప్రపంచ కప్ తొలి మ్యాచులో ర్యాంకింగ్‌లో చాలా కింద ఉన్న నెదర్లాండ్స్‌తో అతికష్టం మీద నెగ్గడంపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. బాబర్ ఆజం ఫ్లాప్ షో, పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా కూడా రాణించలేదు. ఫహీమ్ అష్రఫ్ చివర్లో రాణించకపోతే అంతర్జాతీయ వేదిక మీద ఎక్స్‌ట్రాలు చేసిన పాక్ పరువు పోయేదే. అష్రఫ్ చివరి ఓవర్లలో 11 బంతుల్లో 29 పరుగులు చేయడంతో నెదర్లాండ్స్ మీద పాక్ విజయం సాధించింది. ఒక సోషల్ మీడియా యూజర్ ఇలా పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఎందుకు టీమ్ ఇండియాతో ఆడదో ఇప్పుడు అర్థమైంది. నెదర్లాండ్స్‌తో ఇలా ఉంటే, భారత్‌తో ఆడితే ఏమవుతుందో అని... పాకిస్తాన్ జట్టును చిన్న జట్టు దాదాపు బట్టలూడదీసినంత పని చేసిందన్నాడు. పాక్ తాజా ప్రదర్శన ఈ ఽ20 ప్రపంచ కప్ నెగ్గడం పాకిస్తాన్ కు అంత తేలిక కాదని స్పష్టం చేసింది. మహ్మద్ కైఫ్ కామెంటరీ సమయంలో పాకిస్తాన్‌ను ట్రోల్ చేశారని ఒక భారత అభిమాని పేర్కొన్నాడు.హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు నెదర్లాండ్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించింది. ఫహీమ్ అష్రఫ్ రాణించి తృటిలో ఓటమిని తప్పించాడు. లేకుంటే పాకిస్తాన్ ఽ20 ప్రపంచ కప్‌లో భారీ ఓటమిని చవిచూసేది. కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 147 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ ఛేజింగ్ అంత తేలిక కాలేదు. చివరి ఓవర్‌లో 3 వికెట్లు తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది.నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్, బాస్ డి లీడే 37 పరుగులు, 30 పరుగులు చేశారు. మైఖేల్ లెవిట్ 24, కాలిన్ అకెర్మాన్ 20 పరుగులు చేశారు. పాకిస్తాన్‌కు 148 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. స్వల్ప టార్గెట్ ఛేదించడంలో పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 47 పరుగులు చేశాడు. సామ్ అయూబ్ 13 పరుగులు, కెప్టెన్ సల్మాన్ అఘా 12, బాబర్ అజామ్ 15 పరుగులకే ఔటయ్యారు.ఒక ??దశలో పాకిస్తాన్ 2 వికెట్లకు 98 పరుగులు చేసి 58 బంతుల్లో 50 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. కానీ ఆ తర్వాత, వికెట్ల పతనం ప్రారంభమైంది, ముఖ్యంగా పాల్ వాన్ మీకెరెన్ పాకిస్తాన్ బ్యాటర్లను దెబ్బతీశాడు. పాక్ 100 పరుగులు చేసేలోపే జట్టులో సగం మంది పెవిలియన్‌కు చేరారు. స్కోరు 114 పరుగులకు చేరుకునేలోగా ఆల్ రౌండర్లు, మహ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ తమ వికెట్లను కోల్పోయారు. 114 పరుగులకే పాకిస్తాన్ 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచుకు చేరింది. ఫహీం అష్రఫ్ చివర్లో 11 బంతుల్లో 29 పరుగులతో రాణించడంతో పాకిస్తాన్ పెద్ద ఓటమిని తప్పించుకుంది.

## యువ భారత్‌పై భారీ నజరానా




2026 అండర్ 19 వరల్డ్‌కప్ ఛాంపియన్?గా నిలిచిన యువ భారత్?కు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. టోర్నీ విజేత టీమ్‌ఇండియాకు రూ.7.5 కోట్ల భారీ ప్రైజ్?మనీ ఇవ్వనున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఈ టోర్నీలో యువ భారత్ అద్భుతంగా ఆడిందని, ఒక్క ఓటమి లేకుండా ఛాంపియన్?గా నిలవడం గొప్ప విషయమని సైకియా అభినందించారు. 'ఈరోజు ఛాంపియన్?గా నిలిచిన అండర్ 19 జట్టును చూసి బీసీసీఐ మాత్రమే కాదు, యావత్ దేశం గర్వంగా ఉంది. మన కుర్రాళ్లు ఫైనల్?లో ఇంగ్లాండ్?ను మట్టికరిపించడం, టోర్నీ ఆసాంతం ఓటమే లేకుండా టైటిల్ నెగ్గడం నిజంగా మనందరికీ గర్వకారణం. ఈ సందర్భంగా యువ జట్టుకు ప్రోత్సాహకంగా బీసీసీఐ నుంచి రూ.7.5 కోట్ల భారీ ప్రైజ్?మనీ అందించాలని నిర్ణయించాం' అని సైకియా మీడియాతో వెల్లడించారు. అంతకుముందు అండర్ 19 నెగ్గిన టీమ్‌ఇండియాపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. 'క్రికెట్?తో భారత ప్రతిభ ప్రకాశిస్తోంది. వరల్డ్?కప్ నెగ్గిన అండర్ 19 జట్టు పట్ల గర్వంగా ఉంది. మన యువ జట్టు టోర్నమెంట్ ఆసాంతం అద్భుతంగా ఆడి, అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఈ విజయం చాలా మంది యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు. కాగా, జింబాబ్వే హజారే క్లబ్? వేదికగా శుక్రవారం ఇంగ్లాండ్?తో జరిగిన హై- వోల్టేజ్ ఫైనల్?లో భారత్ 100 పరుగులు భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 9 వికెట్ల నష్టానికి 411 పరుగులు భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ (175 పరుగులు, 80 బంతుల్లో: 15ఇ4, 15ఇ6) భారీ శతకంతో అదరగొట్టాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (51 బంతుల్లో 53 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించగా, అభిజ్ఞాన్ కుందు (40 పరుగులు, 31 బంతుల్లో) చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3, మోర్గాన్ 2, అలెక్స్ గ్రీన్ 2, మానీ ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో ఇంగ్లాండ్ 40.2 ఓవర్లో 311 పరుగులకే ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్ కాలేబ్ ఫాల్క్‌నర్ (115 పరుగులు) సెంచరీ వృథా అయ్యింది. భారత బౌలర్లలో దీపేశ్? దేవేంద్రన్, కనిష్క్ చౌహాన్ కీలక వికెట్లు తీసి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించారు. ఆర్ఎస్ అంబరీష్?, కెప్టెన్ ఆయుష్ మాత్రే కూడా కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టారు.అండర్-19 ప్రపంచ కప్?లో ఛాంపియన్? నిలవడం భారత్?కు ఇది ఆరోసారి. ఈ టోర్నీని అత్యధిక సార్లు నెగ్గిన జట్టుగానూ భారత్ టాప్?లో ఉంది. 2000 సంవత్సరంలో టీమ్‌ఇండియా తొలిసారి అండర్ 19 విజేతగా నిలిచింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీ నాయకత్వంలో 2008, ఉన్ముక్త్ చంద్ కెప్టెన్సీలో 2012, పృథ్వీ షా సారథ్యంలో 2018లో టైటిల్ నెగ్గింది. ఆ తర్వాత 2022లో యశ్ ధుల్ కెప్టెన్సీలో బరిలో దిగిన భారత్ విజేతగా నిలిచింది. ఇప్పుడు ఆయుశ్ కూడా ఈ ఎలైట్? లిస్ట్?లో చేరిపోయాడు.

## పోరాడి ఓడిన నెదర్లాండ్స్..

### ఉత్కంఠ పోరులో పాక్ విజయం !



టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా కొలంబోలో నెదర్లాండ్స్‌తో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. నెదర్లాండ్స్ నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి మరో మూడు బంతులు మిగిలి ఉండగానే ఛేదించేసింది. చివరి రెండో ఓవర్లో 29 పరుగుల చేయాల్సి ఉండగా.. ఫహీమ్ అష్రఫ్ (23; 3 సిక్సులు, 2 ఫోర్లు) అద్భుతంగా బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించాడు. దాదాపు మ్యాచ్ చేజారిపోయిందని అనుకున్న సమయంలో ఫహీమ్ జట్టును కాపాడాడు. ఓపెనర్లు ఫర్హాన్ (47; 2 సిక్సులు, 4 ఫోర్లు), సెయిమ్ ఆయూబ్ (24; 4 ఫోర్లు, 1 సిక్స్) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. అలీ అఘా (12), బాబర్ ఆజమ్ (15), ఉస్మాన్ ఖాన్ (0), షదాబ్ ఖాన్ (8), మహమ్మద్ నవాజ్ (6).. ఇలా బ్యాటింగ్ లైనప్ అంతా పెవీలియన్ కు క్యూ కట్టారు. కానీ చివర్లో ఫహీమ్ చెలరేగడంతో పాక్ లక్ష్యాన్ని ఫినిష్ చేసింది. ఇక నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్, మీకరిన్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. వాన్ డెన్ మర్వే, వాన్ బీక్, కెలీ క్లైయిన్ చెరో వికెట్ పడగొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 147 పరుగులకే కుప్పకూల్చారు. పవర్ ప్లే ముగిసేసరికి డచ్ జట్టు 50/2 స్కోరుతో ఇన్నింగ్స్ ధాటిగానే ఆరంభించింది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (37), బాస్ డి లీడ్ (30) బాధ్యతగా ఆడి నాలుగో వికెట్‌కు 40 పరుగులు జోడించారు. 12.1 ఓవర్లలో ఆ జట్టు 100 పరుగుల మైలురాయిని దాటింది. అయితే ఆ తర్వాత పాక్ బౌలర్లు పట్టు బిగించారు. సల్మాన్ మిర్జా 24 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి నెదర్లాండ్స్ పతనాన్ని శాసించాడు. సైమ్ అయూబ్, మహమ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. ముఖ్యంగా చివరి ఓవర్లలో డచ్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. 105/3 స్థితి నుంచి ఆ జట్టు ఒక్కసారిగా తడబడి 129/7 స్కోరుకు పడిపోయింది. చివరకు 19.5 ఓవర్లలో 147 పరుగులకు నెదర్లాండ్స్ ఆలౌట్ అయ్యింది.

## స్కాట్లాండ్‌పై వెస్టిండీస్ విజయం




కోల్‌కతాలో జరిగిన టీ20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్?పై 35 పరుగుల తేడాతో వెస్టిండీస్? విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ ఆటలో తడబడి 147 (18.5 ఓవర్లు) పరుగులకే ఆలౌటైంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ పోరులో వెస్టిండీస్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. తొలుత బ్యాటింగ్‌లో షిమ్రాన్ హెట్మెయర్ మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, అనంతరం బౌలింగ్‌లో రోమారియో షెపర్డ్ హ్యాట్రిక్‌తో స్కాట్లాండ్‌ను కుప్పకూల్చాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. షిమ్రాన్ హెట్మెయర్ కేవలం 36 బంతుల్లో 64 పరుగులతో (6 సిక్సర్లు, 2 ఫోర్లు) విరుచుకుపడగా, బ్రాండన్ కింగ్ (35), షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ (26) కీలక పరుగులు జోడించారు. ముఖ్యంగా హెట్మెయర్ కేవలం 22 బంతుల్లోనే అర్ధశతకం బాది, టీ20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ తరపున అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ రికార్డును నెలకొల్పాడు. 183 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన స్కాట్లాండ్ జట్టులో కెప్టెన్ రిచీ బెరింగ్టన్ (42), టామ్ బ్రూస్ (35) పోరాడినప్పటికీ, మిగతా వారు విఫలమయ్యారు. 17వ ఓవర్లో రోమారియో షెపర్డ్ వరుసగా మాథ్యూ క్రాస్, మైఖేల్ లీస్క్, ఆలివర్ దేవిడ్సన్‌లను ఔట్? చేసి హ్యాట్రిక్ సాధించాడు. అదే ఓవర్లో మరో వికెట్ కూడా తీసి మొత్తం 5 వికెట్లతో (5/20) స్కాట్లాండ్ నడ్డి విరిచాడు. దీనితో స్కాట్లాండ్ 18.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌట్ అయింది. జేసన్ హోల్డర్ 3 వికెట్లు పడగొట్టి, వెస్టిండీస్ తరపున 100 టీ20 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్న షిమ్రాన్ హెట్మెయర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఈ విజయంతో వెస్టిండీస్ గ్రూప్-సి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లి, సూపర్-8 దిశగా బలమైన అడుగు వేసింది.

## తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం

### నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్




చిన్న చిన్న తప్పిదాలే తమ ఓటమిని శాసించాయని నెదర్లండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ అన్నాడు. బ్యాటింగ్‌లో అదనపు పరుగులు చేసినా.. బౌలింగ్‌లో తప్పిదాలు చేయకపోయినా ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కొలంబో వేదికగా శనివారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. 148 పరుగుల లక్ష్యఛేదనలో ఓ దశలో 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన పాకిస్థాన్ ఓటమి దిశగా సాగింది. కానీ ఫహీమ్ అష్రఫ్(11 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 29 నాటౌట్)అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్థాన్‌ను గట్టెక్కించాడు. 19వ ఓవర్ ముందు వరకు విజయం దిశగా సాగిన నెదర్లండ్స్ చివరకు ఓటమికి తల వంచింది. వాన్ బీక్ వేసిన ఈ ఓవర్‌లో ఫహీమ్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను లాంగాఫ్‌లో నెదర్లాండ్ ఫీల్డర్ వదిలేసాడు. ఈ అవకాశంతో చెలరేగిన ఫహీమ్ రెండు మూడు సిక్స్‌లు, ఓ బౌండరీ సాయంతో 24 పరుగులు పిండుకొని పాకిస్థాన్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన నెదర్లండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ అనవసర తప్పిదాలతోనే గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని తెలిపాడు. 'మేం అత్యుత్తమ ప్రదర్శన చేయలేకపోయాం. ఈ మ్యాచ్‌లో ఓడినా.. గెలుపు కోసం పోరాడిన మా ఆటగాళ్లను అభినందించాలి. కొన్ని చిన్న చిన్న తప్పులు మమ్మల్ని దెబ్బతీశాయి. 160 పరుగులు చేసి ఉంటే మాకు మంచి అవకాశం ఉండేదని భావించాం. మేం ఇంకాస్త మెరుగ్గా బౌలింగ్ చేయాల్సి ఉండేది. మా బౌలర్ల అద్భుత ప్రదర్శనలు మమ్మల్ని మ్యాచ్‌లో నిలబెట్టాయి. ఇది మంచి వికెట్, పాకిస్థాన్ ఒక దశలో బంతికి ఒక పరుగు చేసే స్థితికి చేరుకుంది. కానీ అప్పుడు మేము ఒక మెయిడెన్ ఓవర్ వేయడంతో మా వాళ్ళు మళ్ళీ ఊపు అందుకున్నారు.'అని స్కాట్ ఎడ్వర్డ్స్ చెప్పుకొచ్చాడు. పాకిస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఫహీమ్ అష్రఫ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ.. ఉత్కంఠ మ్యాచ్‌లు తమకు అలవాటేనని తెలిపాడు. 'గతేడాది కాలంగా మేము ఇదే తరహా క్రికెట్ ఆడుతున్నాం. హృదయ స్పందనలు పెరగడం, తగ్గడం మాకు అలవాటే. ఇలాంటి పరిస్థితులు ఎన్నో ఎదుర్కొన్నాం. వికెట్లు కాపాడుకోవడం గురించి నేను, షాహీన్ మాట్లాడుకున్నాం. ఏదో ఒక ఓవర్‌లో లక్ష్యాన్ని ఛేదించగలమని మాకు తెలుసు. బంతి గాలిలో ఉన్నప్పుడు, అది ఎక్కడ పడుతుందా? అని ఆందోళనగా ఉంటుంది. వీలైనంత త్వరగా మ్యాచ్‌లను ముగించాలన్నదే మా ప్రయత్నం. కానీ ఇలాంటి పరిస్థితుల్లో నిగ్రహం కోల్పోకుండా ఉండటం ముఖ్యం.'అని ఫహీమ్ చెప్పుకొచ్చాడు.

## పాకిస్థాన్ మెరుపు ఫీల్డింగ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్ శుభారంభం చేసింది. పసికూన నెదర్లాండ్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో అతి కష్టం మీద పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ మెరుపు ఫీల్డింగ్ అందర్నీ ఆశ్చర్యపరిచింది.పాకిస్థాన్ ఫీల్డింగ్ అనగానే.. ఒకే క్యాచ్ కోసం ఇద్దరు ఫీల్డర్లు పరుగెత్తి వదిలేయడం, క్యాచ్ పట్టుకొని ఒకర్ని ఒకరు ఢీకొట్టుకోవడం, బంతిని బౌండరీ లైన్‌లోకి తన్నడం వంటివి గుర్తొస్తాయి. తరాలు మారినా.. ఆటగాళ్లు మారినా పాకిస్థాన్ జట్టు ఫీల్డింగ్ మాత్రం మారలేదనే అప్రతిష్ట ఆ జట్టుకు ఉంది. అలాంటిది నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో పాకిస్థాన్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో ఆకట్టుకుంది.నెదర్లండ్స్ ఇన్నింగ్స్ సందర్భంగా మహమ్మద్ నవాజ్ వేసిన నాలుగో ఓవర్‌లో.. డచ్ ఓపెనర్ మైఖేల్ లెవిట్ లాఫ్టెడ్ డ్రైవ్ షాట్ ఆడాడు. అతని షాట్ ధాటికి బంతి లాంగాఫ్ దిశగా దూసుకెళ్లింది. ఆ దిశలో ఫీల్డింగ్ చేస్తున్న బాబర్ ఆజామ్ పరుగెత్తి అద్భుతంగా గాల్లోకి ఎగిరి బంతిని అందుకున్నాడు. సమన్వయం కోల్పోయిన అతను వెంటనే బంతిని బౌండరీ లోపలికి విసిరేయగా.. మిడాన్ నుంచి అతన్ని అనుసరిస్తూ వచ్చిన షాహిన్ అఫ్రిది క్యాచ్ అందుకున్నాడు. దాంతో మైఖేల్ లెవిట్ నిరాశగా పెవిలియన్ చేరాడు. చెత్త ఫీల్డింగ్‌తో సునాయస క్యాచ్‌లు వదిలేసి నవ్వుల పాలయ్యే పాకిస్థాన్ జట్టుకు ఈ క్యాచ్ వన్నె తెచ్చిపెట్టింది.అయితే బాబర్ ఆజమ్ పట్టిన ఈ క్యాచ్ రూల్స్ ప్రకారం సరైనదేనా? అనే చర్చ జోరుగా సాగుతోంది.కొన్ని నెలల క్రితం ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత ఫీల్డర్లు నెహాల్ వధేరా, నమన్ ధీర్ ఈ తరహా క్యాచ్‌తోనే పాకిస్థాన్ షహీన్స్ బ్యాటర్ మాజ్ సదాఖత్‌ను ఔట్ చేశారు. అయితే థర్డ్ అంపైర్ ఎంసీసీ రూల్‌ను సాకుగా చూపుతూ నాటౌట్ ఇచ్చాడు. ఈ నిర్ణయం అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ఆ తర్వాత అది అంపైర్ తప్పిదమని నిపుణులు తేల్చారు. కానీ బాబర్ ఆజామ్ పట్టిన ఈ క్యాచ్‌పై ఎలాంటి సందేహం అక్కర్లేదని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ భావిస్తున్నారు. ఆ తర్వాత బాబర్ ఆజామ్ మరో లో-క్యాచ్‌తో నెదర్లాండ్స్ డేంజరస్ బ్యాటర్ బాస్ డి లీడే (30)ను పెవిలియన్ చేర్చాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ 9 క్యాచ్‌లు పట్టింది. వికెట్ కీపర్ ఉస్మాన్ ఖాన్ క్యాచ్‌తో పాకిస్థాన్ మెరుపు ఫీల్డింగ్ మొదలైంది. కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా కూడా బౌండరీ లైన్‌పై అద్భుతమైన క్యాచ్ అందుకున్నాడు.




Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999